




మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

మంగళవారం 9 జూన్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2







## రైతులకు లాభసాటి పంటలపై అవగాహన కల్పించాలి





భానుపురి/సూర్యాపేట రూరల్

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకే 'ప్రజా పాలన ప్రగతి నివేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సూర్యాపేట మండలం రామన్నగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగానే 99 రోజుల పాటు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలనలో భాగంగా అధికారులు నేరుగా ప్రజల వద్దకే వెళ్లి, వారి సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.వరికి ప్రత్యామ్నా యంగా లాభసాటి పంటలుప్రస్తుత సీజన్‌లో మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు సాంప్రదాయ వరి సాగుకు ప్రత్యామ్నాయంగా లాభసాటిగా ఉండే ఇతర పంటలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. రానున్న వర్షాకాలంలో ఎల్నీనో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని గుర్తుచేశారు. వర్షాలు సకాలంలో పడకపోతే, వరి పంట చేతికొచ్చే సమయానికి ఆశించిన దిగుబడి రాక రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నష్టాలను నివారించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా.. విడతల వారీగా ఎలాంటి ప్రత్యామ్నాయ పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో వ్యవసాయ అధికారులు రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితాలో పేరు నమోదు కోసం తమ ఇళ్లకు వచ్చే బీఎల్‌ఓల దగ్గర ఎన్యుమరేషన్ ఫామ్ పూర్తి చేసి అందించాలని కోరారు. అలాగే, పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే వారికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం అందడం ఎంతో కీలకమని, ఆ దిశగా తల్లిదండ్రులు, అధికారులు కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో రామన్నగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచి, ఒక ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ నెల 25 లోపు బిల్లులు సమర్పించాలి గ్రామంలోని వార్డుల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ఈ నెల 25వ తేదీ లోపు సబ్మిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, ఎంపీడీవో బాలకృష్ణ, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 43 దరఖాస్తులు, డిడబ్ల్యూఓ 4, డీపీఓ 3, మున్సిపాలిటీ 3 మిగిలిన 24 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని మొత్తం 77 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్డిఓ పి డి సన్యాసయ, డిఎంహెచ్ఓ వెంకటరమణ, పిడి హౌసింగ్ సిద్ధార్థ్, సిపిఓ కిషన్ నాయక్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డిఇఓ అశోక్ , స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు ఇతర జిల్లా అధికారులు తదితరులు హాజరైనారు.

## మృగశిర కార్తె ప్రారంభం



భానుపురి న్యూస్

మృగశిర వచ్చింది అంటే చాలు, వాతావరణం ఒక్కసారిగా మారిపోతుంది. వర్షాకాలం ప్రారంభం అవుతుంది. అయితే అసలు మృగశిర కార్తె ప్రారంభమైన ఎన్ని రోజుల నుంచి వర్షాలు పడతాయి అనే విషయాన్ని ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం. రోహిణి కార్తె సమయంలో విపరీతమైన ఎండలు ఉంటాయి. ఈ సంవత్సరం రోహిణి కార్తె మే 25న ప్రారంభమై, జూన్ 8న పూర్తి అవుతుంది, ఆ రోజు నుంచి మృగశిర కార్తె ప్రారంభం కాబోతుంది. మృగశిర కార్తెలో ఆకాశం మొత్తం మేఘాలతో నిండిపోతుంది. ముఖ్యంగా నైరుతి రుతుపవానాలువచ్చి, తొలకరి చినుకులు కురుస్తాయి. తర్వాత భారీ వర్షాలు పడతాయి.రోహిణి కార్తె సమయంలో విపరీతమైన ఎండలు ఉంటాయి. ఈ సంవత్సరం రోహిణి కార్తె మే 25న ప్రారంభమై, జూన్ 8న పూర్తి అవుతుంది, ఆ రోజు నుంచి మృగశిర కార్తె ప్రారంభం కాబోతుంది. మృగశిర కార్తెలో ఆకాశం మొత్తం మేఘాలతో నిండిపోతుంది. ముఖ్యంగా నైరుతి రుతుపవానాలు వచ్చి, తొలకరి చినుకులు కురుస్తాయి. తర్వాత భారీ వర్షాలు పడతాయి.ఇక మృగశిర కార్తె అంటే, సూర్యుడు రోహిణి నక్షత్రం నుంచి మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించడాన్ని మృగశిర కార్తె అంటారు. ఈ సమయంలో తొలకరి చినుకులు పడటంతో రైతులు వ్యవసాయం పనులు మొదలు పెడతారు, దుక్కి దున్ని, విత్తనాలు నాటడం వంటి పనులు చేస్తుంటారు.ఇక మృగశిర కార్తె అంటే, సూర్యుడు రోహిణి నక్షత్రం నుంచి మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించడాన్ని మృగశిర కార్తె అంటారు. ఈ సమయంలో తొలకరి చినుకులు పడటంతో రైతులు వ్యవసాయం పనులు మొదలు పెడతారు, దుక్కి దున్ని, విత్తనాలు నాటడం వంటి పనులు చేస్తుంటారు.అందుకే చాలా మంది రైతులు మృగశిర కార్తె కోసం చాలా ఆశగా ఎదురు చూస్తుంగారు. ఇక హిందూ పంచాంగం ప్రకారం, 2026 పరాభవ నామ సంవత్సరంలో సూర్యుడు జూన్ 8న మృగశిర కార్తెలోకి ప్రవేశించి, జూన్ 22 వరకు అక్కడే ఉంటాడు. జూన్ 23 మళ్లీ సూర్యుడు ఆరుద్ర నక్షత్రంలోకి సంచారం చేయడంతో ఆరుద్ర కార్తె ప్రారంభం అవుతుంది. ఇక ఆరుద్ర కార్తెలో వర్షాలు దంచికొడతాయి అంటారు.అందుకే చాలా మంది రైతులు మృగశిర కార్తె కోసం చాలా ఆశగా ఎదురు చూస్తుంగారు. ఇక హిందూ పంచాంగం ప్రకారం, 2026 పరాభవ నామ సంవత్సరంలో సూర్యుడు జూన్ 8న మృగశిర కార్తెలోకి ప్రవేశించి, జూన్ 22 వరకు అక్కడే ఉంటాడు. జూన్ 23 మళ్లీ సూర్యుడు ఆరుద్ర నక్షత్రంలోకి సంచారం చేయడంతో ఆరుద్ర కార్తె ప్రారంభం అవుతుంది. ఇక ఆరుద్ర కార్తెలో వర్షాలు దంచికొడతాయి అంటారు.మొదట అంటే జూన్ 8 నుంచి తొలకరి చినుకులతో వర్షాలు ప్రారంభం అవుతాయి. రెండో వారం నుంచి వానలు పడటమే కాకుండా, నైరుతి రుతుపవనాలు ఆకాశాన్ని చుట్టేసి, వాతావరణం చాలా చల్లగా ఉంటుంది. ఆరుద్ర కార్తె నుంచి విపరీతంగా వర్షాలు పడతాయి. దాదాపు పొలం పనులు అన్నీ కూడా ఈ కార్తె వరకు పూర్తి అవుతాయి. ముఖ్యంగా రైతులు మృగశిర సమయంలో పొలం పనులు మొదలు పెట్టి విత్తనాలు నాటుతారు. ఎందుకంటే? ఈ సమయంలో వర్షం పడి విత్తనం పెడితే, పంట బాగా వస్తుందని వారి నమ్మకం.మొదట అంటే జూన్ 8 నుంచి తొలకరి చినుకులతో వర్షాలు ప్రారంభం అవుతాయి. రెండో వారం నుంచి వానలు పడటమే కాకుండా, నైరుతి రుతుపవనాలు ఆకాశాన్ని చుట్టేసి, వాతావరణం చాలా చల్లగా ఉంటుంది. ఆరుద్ర కార్తె నుంచి విపరీతంగా వర్షాలు పడతాయి. దాదాపు పొలం పనులు అన్నీ కూడా ఈ కార్తె వరకు పూర్తి అవుతాయి. ముఖ్యంగా రైతులు మృగశిర సమయంలో పొలం పనులు మొదలు పెట్టి విత్తనాలు నాటుతారు. ఎందుకంటే? ఈ సమయంలో వర్షం పడి విత్తనం పెడితే, పంట బాగా వస్తుందని వారి నమ్మకం.


## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదుల పరిష్కారం



భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పి ని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రతి నెల 9న ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ జిల్లా క్యాంపులు




భానుపురి /సూర్యాపేట టౌన్

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ప్రతి నెల 9వ తేదిన ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. పెండెం వెంకట రమణ తెలిపారు.గర్భిణీ స్త్రీలకు ప్రధానంగా హైరిస్క్ గర్భాలను ముందుగానే గుర్తించి, తగిన వైద్య పరీక్షలు, చికిత్స, పర్యవేక్షణ అందించడం.రక్తపోటు, రక్తహీనత, మధుమేహం వంటి పరీక్షలు చేసి అవసరమైన వైద్య సలహాలు, మందులు ఇవ్వడం.ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది తమ పరిధిలో గర్భిణీలను గుర్తించి పీఎం ఎస్ఎంఎస్ సేవలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలి. ముఖ్యంగా 2వ, 3వ త్రైమాసికంలో ఉన్న గర్భిణీలు తప్పనిసరిగా సమీప ప్రభుత్వ ఆరోగ్య సంస్థను సంప్రదించి ఉచిత వైద్య సేవలు పొందాలి.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత గర్భిణీ సేవలను సద్వినియోగం చేసుకొని తల్లి, శిశు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డిఎంహెచ్ఓ కోరారు.

## ప్రజల ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం



భానుపురి/సూర్యాపేట డీఎస్పీ కార్యాలయము

సూర్యాపేట డివిజన్ కార్యాలయం నందు డిఎస్పీ ప్రసన్న కుమార్ పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. సమస్యలు సంభదిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం డివిజన్ స్థాయి పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినది అని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపినారు.

## ఈనెల 10న కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాకువ్య, కా.సం మద్దతు

భానుపురి /సూర్యాపేట టౌన్

అధిక ధరల పెరుగుదలను నిరసిస్తూ ఈనెల 10వ తేదీన కలెక్టర్ల కార్యాలయాల ముందు జరిగే ధర్నాలకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తన సంపూర్ణ మద్దతునిస్తుందని ఆ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. సోమవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కాంపాటి వెంకటయ్య తో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కేవలం మూడు నెలల వ్యవధిలో డోమెస్టిక్ సిలిండర్ 89 రూపాయల ధర పెరిగిందని, కమర్షియల్ సిలిండర్ ధర 2000 రూపాయల వరకు పెరిగిందని పెట్రోల్ లీటరుకు పది రూపాయలు డీజిల్ లీటర్లకు పది రూపాయలు పెంచి సామాన్య మానవులు బ్రతుకు చిద్రం చేసిన కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాస్వామ్యక వాదులు తీవ్రంగా ఖండించాలని, రైతు పండించిన వరి ధాన్యానికి క్వింటాల్ కు కేవలం 72 రూపాయలు మాత్రమే మద్దతు ధరపెంచి రైతులు వాడే ఎరువులపై బస్తా ఒక్కింటికి 700 నుంచి 1000 రూపాయలు పెంచడం చూస్తుంటే వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ



ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు అనేక కుట్రలు పన్నుతోందని రోజుకు రెండుసార్లు ఉపాధి పనిలో పాల్గొనాల్సిన రావడం రోజుకు రెండుసార్లు ఫోటో దిగాల్సి రావడం చూస్తుంటే పథకాలు ఎత్తి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సర్వసిద్ధంగా ఉన్నదని అర్థమవుతుందని అన్నారు. 10న జరిగే ధర్నాకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

భానుపురి/సూర్యాపేట టౌన్



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ పార్టీ కార్యకర్తలు రాజీలేని పోరాటం కొనసాగించాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు సోమవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం (ధర్మభిక్షం) భవన్ లో జరిగిన ఆ పార్టీ జిల్లా కార్యవర్గం కౌన్సిల్ సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..... ఇటీవల కాలంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతున్నారని గ్యాస్ పై ఇప్పటికే 89 రూపాయలు ధర పెంచారని పెట్రోలు, డీజిల్ పై లీటరుకు పది రూపాయలు పెంచారని పైగా దీనికి ముగింపు లేకుండా పోయిందని అంతు పంతు లేకుండా ధరలు పెంచుకుంటూ సామాన్యుడి, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచారని పైగా దేశం కోసం ధర్మం కోసం అంటూ పిచ్చికూతలు కూస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. అందువల్ల ఈ నెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయశీ ముందు వేలాదిమంది సిపిఐ పార్టీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అలాగే ఈనెల 23...24తేదీల్లో సూర్యపేట జిల్లా స్థాయి ముఖ్య నాయకులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని ఆగస్టు 6 నుంచి 14వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించనున్నామని సెప్టెంబర్ 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

భానుపురి /సూర్యాపేట



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 35వ వార్డు చర్చి కాంపౌండ్‌లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సూర్యాపేటను స్వచ్ఛతలో రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలిపేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ సూర్యాపేటను గంజాయి రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి, బైరబోయిన శ్రీనివాస్, నాయకులు నిమ్మల వెంకన్న, టీఎంసీ శ్వేత, వార్డ్ ఆఫీసర్ ఉమా రాణి, మున్సిపాలిటీ మేనేజర్ ఎం బుచ్చిబాబు, ఆశ వర్కర్ ఎస్కే షబీనా సుల్తానా, ధనమ్మ, ఆర్పీ జాస్మిన్ ,వార్డు జవాన్ మల్లేష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాసాలమర్రి లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలన





-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

భానుపురి/యాదాద్రి భువనగిరి

వాసలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి. సోమవారం తుర్కపల్లి మండలం వాసలమర్రి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి, వాటిలో ఎన్ని పూర్తయ్యాయి, ఎన్ని నిర్మాణ దశలో ఉన్నాయి, ఇంకా ఎన్ని ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ప్రతి ఇల్లు నిర్దేశిత గడువులోగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో నేరుగా మాట్లాడారు. ఇళ్ల నిర్మాణం ప్రారంభించకపోవడానికి గల కారణాలను తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. అలాగే గ్రామంలో ఇంకా ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన కుటుంబాలు ఎన్ని ఉన్నాయో, వారిలో ఎల్-2 కేటగిరీలో ఎంత మంది ఉన్నారో, అర్హులైన వారు ఇళ్ల నిర్మాణానికి సిద్ధంగా ఉన్నారా లేదా అనే వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపించామన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో 43 ఫిర్యాదుల స్వీకరణ

-బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి

-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

భానుపురి/నల్లగొండ




నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ఓర్పుగా విన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 43 మంది బాధితులు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి కేసుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. గ్రీవెన్స్ డేలో భూమి వివాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత వ్యవహారాలు, దాడులు, వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారించి, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీస్ శాఖను ఆశ్రయించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తుందని తెలిపారు.

## కొత్త రహదారి పక్కనే ప్రమాదకర బావి

-ఆందోళనలో ప్రయాణికులు

భానుపురి/మునగాల





సూర్యాపేట జిల్లా మునగాల మండలంలోని మొద్దులచెరువు-మోతె ప్రధాన రహదారిపై ఇటీవల డబుల్ రోడ్డు విస్తరణ పనులు పూర్తయినప్పటికీ, రహదారి పక్కనే ఉన్న ఓ వ్యవసాయ బావి ప్రయాణికులకు ముప్పుగా మారింది. రేపాల-విజయరాఘవాపురం గ్రామాల మధ్య ఉన్న ఈ బావికి ఎలాంటి రక్షణ గోడ లేదా భద్రతా ఏర్పాట్లు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు అంచుకు అత్యంత సమీపంలో ఉన్న ఈ బావి వద్ద రాత్రి వేళల్లో లేదా వర్షాకాలంలో ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం వర్షాల కారణంగా రహదారి మార్జిన్ కొట్టుకుపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని, దీంతో బావి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి ద్విచక్ర వాహనదారులు, భారీ వాహనాలు ఎదురెదురుగా వచ్చే సమయంలో కాస్త అటు ఇటు జరిగినా నేరుగా బావిలో పడే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. కొత్త రోడ్డు నిర్మాణంలో భాగంగా భద్రతా చర్యలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ, సంబంధిత అధికారులు రక్షణ గోడ నిర్మాణాన్ని విస్మరించారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## పేదల పక్షపాతి కామ్రేడ్ కొలుపుల మల్లేశం 36వ వర్ధంతి

-మల్లేశం సేవలు మరువలేనివి

-సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం. డి జహంగీర్.

భానుపురి/యాదాద్రి భువనగిరి

పేద ప్రజలకు, కష్టజీవులకు అండగా నిలిచి వారి సమస్యలపై పోరాడిన గొప్ప వ్యక్తి, ప్రజలకు కామ్రేడ్ కొలుపుల మల్లేశం చేసిన సేవలు మరువలేమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పేర్కొన్నారు. సోమవారం భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడలో భూ ఉద్యమ నిర్మాత, పేద ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కామ్రేడ్ కొలుపుల మల్లేశం 36వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సీపీఎం నాయకులు ఆయన సేవలను స్మరించు కుంటూ ఘనంగా పుష్పగుచ్చాలతో నివాళు లర్పించారు. ముందుగా సిపిఎం హనుమాన్ వాడ శాఖ కార్యదర్శి బర్ల వెంకటేశం పార్టీ ఎర్రజెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మల్లేశం స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్ మాట్లాడుతూ దోపిడీ, కుల వివక్షపై ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివి" అని కొనియాడారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ పట్టణంలోని" గార్లపాటి జగ్గయ్య నగర్‌లో



అత్యంత నిరుపేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు మల్లేశం భూ పోరాటం చేసిన యోధుడు అన్నారు. దాని ఫలితంగానే నేడు వందలాది కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నాయి. భువనగిరిలో సీపీఎం ఏర్పాటులో ఆయన పాత్ర కీలకం" అని గుర్తు చేశారు. సామాజిక సమానత్వం కోసం, సమాజంలో కుల వివక్ష, అసమానతలు పోవడానికి మల్లేశం నిరంతరం కృషి చేశారన్నారు. అణగారిన వర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకురావడంలో ఆయన చొరవ మరువలేని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్ల ముత్యాలు, సీపీఎం నాయకులు కొలుపుల విజయకుమార్, కొలుపుల వివేకానంద, వనం రాజు, వడ్డే కృష్ణ, పడిగం కిషన్, నరాల నరసింహ, ఆరే విజయ కుమార్, బాండ్ అజయ్ సింగ్, కొత్త లలిత, కొలుపుల సోహన్, దయాకర్ పాల్గొని మల్లేశంకు నివాళులర్పించారు.